జూన్‌లోనే 'పెద్ది' సినిమా విడుదల



అనుకున్నదే అయ్యింది. మొదటి నుంచి వినిపిస్తున్నట్లుగా మరోసారి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మూవీ వాయిదా పడింది. ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాకపోవడంతో, ఏదో జరుగు తుందని, ఏప్రిల్ ఎండింగ్‌కు సినిమా వచ్చే అవకాశం ఉందని, ఎక్కడో ఫ్యాన్స్ కొద్దిగా హోప్స్ పెట్టుకున్నారు. ఆ హోప్స్ మీద నీళ్ల చల్లుతూ.. చల్లగా వాయిదా కబురుని టీమ్ విడుదల చేసింది. అవును, 'పెద్ది' సినిమా జూన్‌లో విడుదల అంటూ టీమ్ అధికారింగా ఓ ప్రకటనను విడుదల చేసింది. "ముందుగా, మా సినిమా పాటలకు, గ్లింప్స్‌కు మీరు అందించిన అద్భుతమైన స్పందనకు ధన్యవాదాలు. 'పెద్ది' సినిమాపై మీరు చూపిస్తున్న ప్రేమ, ఉత్సాహాన్ని చూడటం మాకు ఎంతో సంతోషాన్నిస్తోంది. సినిమాకు సంబంధించిన టాకీ పార్ట్ చిత్రీకరణ పూర్తయ్యింది, కేవలం ఒక పాట చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికే ఎడిటింగ్ వెర్షన్ చూశాం, అవుట్‌పుట్ విషయంలో మేము చాలా సంతృప్తిగా ఉన్నాము.

మా చేతిలో ఉన్న ఇటువంటి గొప్ప కంటెంట్‌ను మీకు గొప్పగా అందించాలని మేము కోరుకుంటు న్నాము. అందుకోసం, మా సాంకేతిక నిపుణులు, పోస్ట్-ప్రొడక్షన్ టీమ్ ఎక్కడా రాజీ పడకుండా, అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చేందుకు మరికొంత సమయం కేటాయించడం అవసరమని మేము భావిస్తు న్నాము. మీకు అత్యుత్తమ థియేట్రికల్ అనుభవాన్ని అందించడం మా బాధ్యత. కావున, సినిమా విడుదలను జూన్ నెలకు వాయిదా వేయాలని మేము నిర్ణయించు కున్నాము. జూన్‌లో ఎప్పుడు విడుదల అనేది అతి త్వరలోనే ప్రకటిస్తాము. మీరు నిరంతరం అందిస్తున్న మద్దతుకు, ఓపికకు ధన్యవాదాలు.

ఇది మాకు ఎంతో విలువైనది" అని 'పెద్ది' టీమ్ పేర్కొంది. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుం టోన్న విషయం తెలిసిందే. మార్చి 27న రామ్ చరణ్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదల అని చెప్పిన టీమ్, ఏప్రిల్ 30 అంటూ వాయిదా వేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా అని చెబుతూ జూన్‌లో విడుదల అని తెలియజేశారు. దీంతో ఫ్యాన్స్ అందరిలో నిరాశ నెలకొంది. అయితే కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో.. ఎప్పుడు వచ్చిన.. రికార్డులు బద్దలవడం పక్కా అంటూ ఫ్యాన్స్ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

షూటింగ్ పూర్తి కావస్తున్న భరతవర్ష - సాగా ఆఫ్ శూల

స్టార్ గోపీచంద్ నటిస్తోన్న లేటెస్ట్ మూవీ.. భరతవర్ష - సాగా ఆఫ్ శూల. గోపీచంద్ నటిస్తోన్న 33వ సినిమా ఇది. సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తోన్న హిస్టారికల్ బ్యాక్ గ్రౌండ్ మూవీ ఇది. రీతూ వర్మ కథానాయిక. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. దీని టైటిల్ గ్లింప్స్ కొద్దిసేపటి కిందటే విడుదల అయ్యాయి. ఈ సినిమా 642ఏడీ నాటి శూల రాజ్యానికి మనల్ని తీసుకెళ్లినట్టనిపించిందీ గ్లింప్స్ చూస్తోంటే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే విడుదల తేదీ వెల్లడి కావొచ్చు. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సినిమా టైటిల్‌ను ప్రకటించింది. గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఓ వారియర్‌గా అతని క్యారెక్టర్ గురించి ఇంట్రడక్షన్ ఇచ్చింది. అద్భుతమైన యాక్షన్ దృశ్యాలతో సాగుతుందీ 55 సెకెండ్ల నిడివి ఉండే టైటిల్ గ్లింప్స్. భరతవర్ష ఈ సినిమా టైటిల్‌ను ఖరారు చేశారు. సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ఓ యోధుడిగా కనిపించాడు గోపీచంద్. ఈ చిత్రంలో పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనున్నాడు. ఓ యోధుడి పాత్ర కోసం అద్భుతంగా మేకోవర్ అయ్యాడు. విజువల్ వండర్ అనిపించింది. మనం మరచిపోయిన యుగాన్ని కళ్ళముందుంచాయి ఇందులోని సన్నివేశాలు. భారీతనం, హైఓల్టేజ్ యాక్షన్ కలబోసిన ఈ కథనం వీరోచితంగా అనిపిస్తుంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, చిన్నా నిర్మాణ రూపకల్పన, అనుదీప్ దేవ్ సంగీతం కట్టి పడేశాయి. ఆయా టెక్నికల్ వాల్యూస్ అన్నీ కూడా సినిమా స్థాయిని పెంచాయి. దేశ చరిత్రలోని మరుగునపడిన ఓ అధ్యాయాన్ని శక్తివంతంగా ఆవిష్కరించబోతోంది ఫిల్మ్.





'మారెమ్మ' పాటలో పల్లెటూరి మట్టివాసన!

మాస్ మహారాజా రవితేజ సోదరుడు, నటుడు రఘు తనయుడు మాధవ్ విలేజ్ యాక్షన్-డ్రామా 'మారెమ్మ'తో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగు పెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ విడుదలయ్యాయి. తాజాగా 'మారెమ్మ' నుండి ఫస్ట్ సింగిల్ 'బావ బావ' సాంగ్‌ని రిలీజ్ చేశారు. ప్రశాంత్ ఆర్ విహారి స్వరపరిచిన ఈ పాటలో పల్లెటూరి మట్టి వాసనతో పాటు మోడరన్ మ్యూజిక్ లేయర్స్ మిళితమై ఎంతో మధురమైన అనుభూతిని కలిగిస్తోంది. ప్లజెంట్ ఫీల్‌ను అందించేలా ఈ పాట సాగిన తీరు ఆకట్టుకుంటోంది. బావపై ఉన్న ఆప్యాయతను ఎంతో సింపుల్‌గా, హృదయానికి హత్తుకునేలా కమల్ ఎస్లవత్ సాహిత్యాన్ని అందించారు. శ్రుతి రంజని తన స్వరంలో ఉన్న నేచురల్, రస్టిక్ టచ్‌తో ఈ పాటకు ప్రాణం పోశారు. మాధవ్, దీపా బాలు మధ్య కనిపించే సహజమైన కెమిస్ట్రీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. వారి యాక్టింగ్‌లో ఉన్న సహజత్వం, పల్లెటూరి అందమైన లోకేషన్స్ కలిసి విజువల్స్ ట్రీట్ గా మార్చాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ప్రశాంత్ అంకిరెడ్డి అందించగా, ఎడిటర్‌గా దేవ్ రాథోడ్, ఆర్ట్ డైరెక్టర్‌గా రాజ్‌కుమార్ మురుగేసన్ పని చేస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీ త్వరలో అనౌన్స్ చేయనున్నారు



అనుకున్న తేదీకే 'టాక్సిక్'

యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ యాక్షన్ చిత్రం టాక్సిక్. ఈ సినిమా విడుదల మరోసారి వాయిదా పడిందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడి యాలో జోరుగా ప్రచారం సాగుతోంది.

తాజాగా మేకర్స్ ఈ విషయంపై స్పందించారు. టాక్సిక్ సినిమా విషయంలో ఎలాంటి పుకార్లను నమ్మొద్దంటూ ప్రేక్షకులను కోరారు. అనుకున్న తేదీ ప్రకారమే జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టం చేశారు. మొదట ఈ చిత్రాన్ని ఈ నెలలో విడుదల చేయాలని భావించినప్పటికీ పశ్చిమా సియాలో యుద్ధం నేపథ్యంలో వాయిదా పడింది.



రెండేండ్ల తర్వాతే 'రాకా' విడుదల

టాలీవుడ్ నుంచి గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ కమర్షియల్ కింగ్ అట్లీ.. ఈ ఇద్దరి కలయికలో సినిమా అంటేనే అంచనాలు భారీగా ఉండాలి. తాజాగా విడుదలైన 'రాకా' ఫస్ట్ లుక్ మాత్రం సోషల్ మీడియాలో భిన్నమైన చర్చకు దారితీసింది. పుష్పరాజ్‌గా ప్రపంచాన్ని ఊపేసిన బన్నీ నుంచి ఏదో ఊహించిన అభిమానులకు, అట్లీ ఇచ్చిన 'రాకా' లుక్ బన్నీ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సాధారణంగా అట్లీ సినిమాల్లో విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా, రిచ్‌గా ఉంటాయి. కానీ, 'రాకా' పోస్టర్ చూస్తుంటే.. అల్లు అర్జున్ ఫేస్‌బుక్ ప్రొఫైల్ ఫోటోను ఏదైనా ఏఐ టూల్‌లో వేసి 'బీస్ట్ మోడ్'లోకి మార్చినట్లుగా ఉందనే కామెంట్స్ సోషల్ మీడియాలో నెటిజన్లు పెడుతున్నారు. రాజమౌళి, ప్రశాంత్ నీల్ లాంటి దర్శకులు ఒక్క పోస్టర్‌తోనే సినిమా కథా వస్తువును చెబితే.. అట్లీ మాత్రం పాత పద్ధతిలోనే కేవలం హీరో ఎలివేషన్ మీద మాత్రమే దృష్టి పెట్టినట్లు అనిపిస్తోంది. జనవరిలో వచ్చిన ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' పోస్టర్ సృష్టించిన ఇంపాక్ట్‌తో పోల్చుకుంటే, 'రాకా' వెనకబడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముగ్గురు అగ్రహీరోల పోటీ ఒకే సీజన్‌లో ముగ్గురు అగ్ర హీరోలు మహేష్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్ పోటీ పడుతున్నప్పుడు, ప్రమోషన్ల విషయంలో చిన్న తప్పు జరిగినా అది సినిమా ఫలితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. 'రాకా' టీమ్ కేవలం బన్నీ క్రేజ్ మీద మాత్రమే భారమంతా వేయకుండా, కంటెంట్‌లో ఉన్న కొత్తదనాన్ని ప్రమోషన్లలో చూపెట్టాల్సిన అవసరం ఉంది. అట్లీకి మాస్ ఆడియన్స్ పల్స్ బాగా తెలుసు. 'రాజా రాణి' నుంచి మొన్నటి 'జవాన్' వరకు ఆయన ట్రాక్ రికార్డ్ అద్భుతం. ప్రస్తుతానికి పోస్టర్ విషయంలో నెగెటివ్ టాక్ నడుస్తున్నా, నెక్స్ట్ వచ్చే టీజర్ లేదా గ్లింప్స్‌తో సీన్ మొత్తం రివర్స్ చేసే సత్తా అట్లీకి ఉంది. లోపల బలమైన కంటెంట్ ఉంటే, ఒక పోస్టర్ సినిమా జాతకాన్ని మార్చలేదు. 'రాకా' కేవలం మాస్ మసాలా చిత్రంగా మిగిలిపోతుందా? లేక అట్లీ చెప్పినట్లుగా ఒక సరికొత్త కాన్సెప్ట్ మూవీగా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరికొన్ని అప్‌డేట్స్ వచ్చేవరకు చూడాలి.



రారా ధీవర.. స్వయంభూ నుంచి లిరికల్ వీడియో

నిఖిల్, సంయుక్త, నభా నటేశ్ జంటగా రూపొందుతున్న భారీ పీరియడ్, అడ్వెంచర్ యాక్షన్ డ్రామా చిత్రం స్వయంభూ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ అతి త్వరలో థియేటర్లలో రిలీజ్ కానుంది. సినిమా అవార్డులు ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఈ క్రమంలో ఇప్పటికే విడుదల చేసిన టీజర్ మంచి రెస్పాన్స్ తీసుకు రాగా సినిమాపై అంచనాలను క్రియేట్ చేసింది. అంతేగాక ఇటీవల విడుదల చేసిన పాటలు సైతం మంచి ఆదరణను దక్కించుకున్నాయి.

ఈ నేపథ్యంలోనే ఈ మూవీ నుంచి రారా ధీవరా లేరా లేవరా విజృంభించరా స్వప్నం సాధించరా అంటూ సాగే ఇన్సిపిరేషనల్ పాటను గురువారం సాయంత్రం విడుదల చేశారు. నిఖిల్, నభా, వందల మంది డ్యాన్సర్లపై చిత్రీకరించిన ఈ పాట అద్యంతం ఆకట్టుకునేలా, అదిరిపోయే స్టెప్పులతో సాగింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా రవి బస్రూర్ సంగీతంలో సంతోష్ వెంకీ ఆలపించారు.





ఫోర్లు, సిక్సర్లతో దుమ్ము రేపుతున్న శ్రేయాస్ అయ్యర్

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ విజయాల వెనుక ఆ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన నాయకత్వం, నిలకడైన బ్యాటింగ్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. గతంలో తడబడిన పంజాబ్ జట్టు, ఇప్పుడు శ్రేయాస్ కెప్టెన్సీలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ విజయాలు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ కేవలం కెప్టెన్‌గా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, బ్యాటర్‌గా కూడా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. క్లిష్ట సమయాల్లో క్రీజులోకి వచ్చి బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌లు ఆడుతూ పంజాబ్ కింగ్స్ క్యాంపెయిన్‌కు ఊపిరి పోస్తున్నాడు. తన దూకుడును జట్టు అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటూ, మిడిల్ ఆర్డర్‌లో వెన్నెముకలా నిలుస్తున్నాడు. అతని నిలకడైన ఫామ్ మిగిలిన ఆటగాళ్లలో కూడా ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. శ్రేయాస్ నాయకత్వ శైలి ఈసారి మరింత పరిణతి చెందింది. మైదానంలో బౌలర్లను మార్చే విధానం, ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్స్, యువ ఆటగాళ్లను ప్రోత్సహించే తీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఒత్తిడి ఉన్న సమయంలో అతను తీసుకుంటున్న నిర్ణయాలు పంజాబ్ జట్టుకు కీలక విజయాలను అందిస్తున్నాయి. గతంలో డెత్ ఓవర్లలో పంజాబ్ బౌలర్లు తడబడేవారు, కానీ శ్రేయాస్ వ్యూహాల వల్ల ఇప్పుడు ప్రత్యర్థి బ్యాటర్లను సమర్థవంతంగా కట్టడి చేస్తున్నారు. శ్రేయాస్ అయ్యర్ ఫామ్ పంజాబ్ కింగ్స్ ప్లే-ఆఫ్ అవకాశాలను మెరుగుపరిచింది. జట్టులోని విదేశీ ఆటగాళ్లు, దేశవాళీ కుర్రాళ్లను ఏకతాటిపైకి తీసుకురావడంలో అతను సఫలమయ్యాడు. పాయింట్ల పట్టికలో పంజాబ్ స్థానం మెరుగుపడటంతో పాటు, రన్ రేట్ విషయంలో కూడా జట్టు మెరుగ్గా ఉంది. శ్రేయాస్ ఇలాగే తన ఫామ్‌ను కొనసాగిస్తే, ఈసారి పంజాబ్ కింగ్స్ ట్రోఫీ గెలవడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. శ్రేయాస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో ఆపలేని శక్తిలా కనిపిస్తోంది. పంజాబ్ జట్టు సాధిస్తున్న వరుస విజయాలు ఆ జట్టును పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలబెట్టాయి. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో సమష్టిగా రాణిస్తూ పంజాబ్ ప్లే-ఆఫ్ రేసులో అందరికంటే ముందుంది. ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఒత్తిడిని అధిగమించి మ్యాచ్‌లను గెలవడం పంజాబ్ జట్టుకు కలిసొస్తోంది. అటు పంజాబ్ చేతుల్లో ముంబై ఓటమిపాలవ్వడంతో ఆ జట్టు పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయింది. టోర్నీలో నిలవాలంటే ముంబై జట్టు తన తదుపరి మ్యాచ్‌లన్నింటిలోనూ తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



నాలుగో స్థానంలో ఓపెనర్ క్వింటన్ డికాక్

ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ ఓపెనర్ క్వింటన్ డికాక్ సెంచరీతో చెలరేగాడు. ఈ సీజన్లో డికాక్కు ఇదే తొలి మ్యాచ్ కాగా, ఆడిన తొలి మ్యాచ్లోనే శతక్కొట్టడం విశేషం. ఈ నేపథ్యంలో డికాక్ ఒక్క సెంచరీతో పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.



టీ20 క్రికెట్లో డికాక్కు ఇది 9వ సెంచరీ. టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన క్రికెటర్ల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. కోహ్లి, రిలీ రోసో, సాహిబ్జదా ఫర్హాన్లు కూడా 9 శతకాలతో నాలుగో స్థానంలోనే ఉన్నారు. ఇక విండీస్ వీరుడు క్రిస్ గేల్ 22 శతకాలతో తొలి స్థానంలో ఉండగా, బాబర్ ఆజమ్ (11), డేవిడ్ వార్నర్ (10) శతకాలతో రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఐపీఎల్లో మూడు వేర్వేరు జట్ల తరఫున సెంచరీలు బాదిన మూడో బ్యాటర్గా డికాక్ నిలిచాడు. 2016లో ఢిల్లీ డేర్ డెవిల్స్ తరఫున ఆర్సీబీతో మ్యాచ్ లో 108 పరుగులు, 2022లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున కేకేఆర్తో మ్యాచ్లో 140 నాటౌట్, తాజాగా పంజాబ్ మ్యాచ్లో అజేయ శతకంతో మెరిశాడు. గతంలో సంజూ శాంసన్ (ఢిల్లీ, రాజస్తాన్, సీఎస్కే), కేఎల్ రాహుల్ (పంజాబ్, ఢిల్లీ, లక్నో) ఈ ఫీట్ సాధించారు. మరో విశేషమేమిటంటే ఈ ముగ్గురు కూడా వికెట్ కీపర్లే కావడం గమనించాల్సిన అంశం. ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ తరఫున పంజాబ్పై సెంచరీ సాధించిన రెండో బ్యాటర్గా డికాక్ నిలిచాడు. 2014లో లెండిల్ సిమ్మన్స్ (100 నాటౌట్) పంజాబ్పై తొలి సెంచరీ సాధించాడు.

ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన ఆటగాళ్ల జాబితాలో డికాక్ చోటు సంపాదించాడు. సనత్ జయసూర్య (114 నాటౌట్) తొలి స్థానంలో ఉంటే డికాక్ రెండో స్థానంలో ఉన్నాడు. ఇక రోహిత్ శర్మ (109 నాటౌట్, 105 నాటౌట్) ముంబై తరఫున రెండుసార్లు తన బెస్ట్ స్కోర్లు నమోదు చేశాడు.

ఐపీఎల్ 2026 సీజన్లో డికాక్ రెండో సెంచరీ. సీఎస్ కే ఓపెనర్ సంజూ శాంసన్ ఈ సీజన్లో తొలి సెంచరీ సాధించాడు.

మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (112 నాటౌట్) అజేయ శతకంతో అదరగొట్టగా.. నమన్ ధీర్ అర్ధశతకంతో రాణించాడు. పంజాబ్ బౌలర్లలో అర్షీప్ సింగ్ 3 వికెట్లు తీశారు.

చెస్ టోర్నీలో వైశాలి అదుర్స్



పాఫోస్ (సైప్రస్): ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ మహిళల విభాగంలో భారత గ్రాండ్మాస్టర్ వైశాలి టైటిల్ దక్కించుకుంది. బుధవారం ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత 14 రౌండ్ల తర్వాత తమిళనాడుకు చెందిన 24 ఏళ్ల వైశాలి 8.5 పాయింట్లతో చాంపియన్గా అవతరించింది. క్యాండిడేట్స్ టోర్నీ విజేత హోదాలో వైశాలి ఈ ఏడాది ప్రపంచ చాంపియన్ షిప్ టైటిల్ కోసం డిఫెండింగ్ చాంపియన్ జు వెన్జున్ (చైనా)తో తలపడుతుంది. ప్రపంచ చాంపియన్ షిప్ వేదికను, తేదీను ఇంకా ఖరారు చేయలేదు.

ఎనిమిది మంది గ్రాండ్మాస్టర్ల మధ్య డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ ఫార్మాట్లో జరిగిన క్యాండిడేట్స్ టోర్నీలో చివరిరోజు వైశాలి అద్భుతం చేసింది. గతంలో ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ చాంపియన్గా నిలిచిన కాటరీనా లాగ్నో (ఉక్రెయిన్) తో జరిగిన 14వ రౌండ్ గేమ్లో తెల్లపావులతో ఆడిన వైశాలి 48 ఎత్తుల్లో గెలిచింది. తద్వారా ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా నేరుగా ప్రపంచ చాంపియన్షిప్ మ్యాచ్కు అర్హత పొందింది. ఈ టోర్నీలో వైశాలి ఐదు గేముల్లో గెలిచి, ఏడు గేమ్లను 'డ్రా' చేసుకొని, రెండు గేముల్లో ఓడిపోయింది.

బిబిసారా అసయుబయేవా (కజకిస్తాన్; 8 పాయింట్లు) రన్నరప్గా నిలువగా... జు జినెర్ (చైనా: 7.5), అలెగ్జాండ్రా గొర్యాకచనా (రష్యా: 7.5 పాయింట్లు) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు.

రేసింగ్ ట్రాక్‌లో ఉసేన్ బోల్ట్..

ఉసేన్ బోల్ట్.. ఈ పేరు చెప్పగానే రేసింగ్ ట్రాక్ మీద చిరుతలా పరుగులు పెట్టిన స్ప్రింటర్ గుర్తుకువస్తాడు. పరుగుపందెంలో మిగిలిన వారికీ, ఉసేన్ బోల్ట్కి మధ్య ఉన్న దూరం చూసి, ప్రపంచం విస్తుపోయింది. 100, 200, 400 మీటర్ల ఈవెంట్స్లో బోల్ట్ ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు. తాజాగా 200 మీటర్ల స్ప్రింట్ ఈవెంట్లో బోల్ట్ నెలకొల్పిన రికార్డును ఆస్ట్రేలియాకు చెందిన 18 ఏళ్ల కుర్రాడు గౌట్ బద్దలుకొట్టడం విశేషం.



ఆస్ట్రేలియన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో ఆదివారం ఈ అద్భుతం చోటుచేసుకుంది. 200 మీటర్ల ఫైనల్ రేసులో గౌట్ 19.67 సెకన్లలో గమ్యాన్ని చేరి సరికొత్త సృష్టించాడు. ఇంతకముందు ఉసేన్ బోల్ట్ 200 మీటర్ల రేసును 19.93 సెకన్లలో పూర్తి చేశాడు. గతంలో గౌట్ ఇదే 200 మీటర్ల రేసును 20.02 సెకన్లలో పూర్తి చేశాడు.

తాజాగా తన రికార్డును మరింత సవరించడమే గాకుండా ఏకంగా జమైకా చిరుత బోల్ట్ రికార్డుకు ఎసరు పెట్టి నయా చిరుతగా ఆవిర్భవించాడు. ఇక ఫైనల్లో తన ప్రత్యర్థుల నుంచి గౌట్కు పోటీ ఎదురైంది. ఐడాన్ మర్ఫీ 19.88 సెకన్లతో రెండో స్థానంలో, కాలబ్ లా 20.21 సెకన్లతో మూడో స్థానంలో నిలిచారు. అయితే ఫైనల్కు ముందే లాగ్లెన్ కెన్నెడీ వైదొలగడం కూడా గౌట్కు కలిసొచ్చింది. గౌట్ పేరెంట్స్ అతడు పుట్టకముందే దక్షిణ సుడాన్ నుంచి ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. క్వీన్స్లాండ్లో నివాసం ఏర్పరచుకున్న మోనికా, బోనా దంపతులకు ఏడుగురు సంతానం. అయితే గౌట్ పూర్వీకులది ఈజిప్ట్ కావడంతో అతడికి ఆ పేరు పెట్టారు. సౌత్ఈస్ట్ క్వీన్స్లాండ్లోని ఇప్స్విచ్ గ్రామర్ స్కూల్లో చదువుకున్న గౌట్ చిన్నప్పటి నుంచి సాకర్ ఆడడం నేర్చుకున్నాడు.

అలా అథ్లెటిక్స్పై ఇష్టం పెంచుకున్నాడు. ఆ తర్వాత పూర్తి అథ్లెటిక్స్కే మారిన గౌట్ అండర్ 16 విభాగంలో 100, 200 మీటర్ల పలు రికార్డులు నెలకొల్పాడు. 14 ఏళ్ల వయసులో గౌట్ 100 మీటర్ల రేసును 10.57 సెకన్లలో పూర్తి చేసిన సరికొత్త చరిత్ర సృష్టించాడు. 15 ఏళ్ల వయసులో గౌట్ అండర్-18 విభాగంలో 200 మీటర్ల రేసును 20.87 సెకన్లలో పూర్తి చేసి దేశవాళీలో రికార్డు నెలకొల్పాడు.

అంతర్జాతీయ అథ్లెటిక్స్ టోర్నీల్లోనూ సత్తా చాటిన గౌట్ ఓషినియా అండర్ 18 అథ్లెటిక్స్ చాంపియన్ షిప్స్ 200 మీటర్లు, 4x400 మీటర్ల రిలేలో స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నాడు. ఇక ఉసేన్ బోల్ట్, 2009లో 100 మీటర్ల పరుగు పందెన్ని 9.58 సెకన్లలో పూర్తి చేసి వరల్డ్ రికార్డు క్రియేట్ చేశాడు. అలాగే 150 మీటర్లను 14.35 సెకన్లు, 200 మీటర్లను 19.19 సెకన్లలో పూర్తి చేసి ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు.

సౌతాఫ్రికా వరల్డ్ కప్‌పై హిట్‌మ్యాన్ గురి..

టీమిండియా స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ కన్ను ఇప్పుడు 2027 వన్డే వరల్డ్ కప్‌పై పడింది. 39 ఏళ్ల వయసులో కూడా తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ, దేశం కోసం మరో ప్రపంచకప్ తీసుకురావాలనే పట్టుదలతో ఆయన ఉన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో హామ్‌స్ట్రింగ్ గాయంతో బాధపడుతున్నప్పటికీ, రోహిత్ తన లక్ష్యం నుంచి వెనక్కి తగ్గడం లేదు. ఈ విషయంలో బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ ప్రస్తుతం కెరీర్‌లో ఒక కీలక దశలో ఉన్నారు. 39 ఏళ్లకు చేరువలో ఉన్నా, తన బరువు తగ్గించుకుని ఫిట్‌గా ఉండటానికి ఆయన చేసిన కృషి అమోఘమని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. 2023 వన్డే వరల్డ్ కప్ చేజారిన బాధ రోహిత్‌ను ఇంకా వెంటాడుతూనే ఉంది. అందుకే, టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటికీ, 50 ఓవర్ల వరల్డ్ కప్‌ను ముద్దాడాలనే కసి ఆయనలో కనిపిస్తోంది. వచ్చే 18 నెలల కాలం రోహిత్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. రోహిత్ చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ.. రోహిత్ ఫిట్‌నెస్ గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. "25 ఏళ్ల వయసులో ఉండే ఫిట్‌నెస్ 38 ఏళ్లలో ఉండకపోవచ్చు, కానీ రోహిత్ ఫీల్డింగ్ చూస్తుంటే అలా అనిపించదు. అతను క్విక్ సింగిల్స్ తీస్తున్నాడు, మైదానంలో ఎంతో చురుగ్గా ఉంటున్నాడు. 2007లో ధోని అతనికి అవకాశం ఇవ్వనప్పుడు కూడా ఛాన్స్ వస్తే దుమ్ములేపుతాను అని చెప్పి నిరూపించుకున్నాడు. ఇప్పుడు కూడా 2027 వరల్డ్ కప్ ఆడతాడు, గెలుస్తాడు" అని ధీమా వ్యక్తం చేశారు. మాజీ చీఫ్ సెలెక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్ కూడా రోహిత్‌కు మద్దతుగా నిలిచారు. "క్రికెట్‌లో ఫామ్, ఫిట్‌నెస్ ముఖ్యం తప్ప వయసు కాదు. రోహిత్ టెక్నిక్, మ్యాచ్‌లను గెలిపించే సామర్థ్యం అసాధారణం. అతను ఫిట్‌గా ఉన్నంత కాలం అతడిని జట్టు నుంచి తప్పించలేరు" అని వెంగ్‌సర్కార్ పేర్కొన్నారు. సునీల్ గవాస్కర్ 38 ఏళ్ల వయసులో 1987 వరల్డ్ కప్ ఆడారు, రోహిత్ కూడా అదే బాటలో నడుస్తూ కొత్త చరిత్ర సృష్టించే అవకాశం ఉంది.

